भारत सरकार GOVERNMENT OF INDIA
शिक्षा मंत्रालय MINISTRY OF EDUCATION

కాశీ తమిళ సంగమం 5.0 · తిరుక్కురళ్ పయిల్వోం

ప్రతి రోజుకూ పన్నెండు కురళ్ళు

திருக்குறள் · Thirukkural · Thiruvalluvar

---

391 கல்வி · Learning

**கற்க கசடறக் கற்பவை கற்றபின்
நிற்க அதற்குத் தக.**

నేర్చుకోవలసిన వాటిని క్షుణ్ణంగా అంటే దోషరహితంగా నేర్చుకోవాలి
నేర్చుకొన్న తరువాత ఆ విద్యకు అనుగుణంగా నడుచుకోవాలి

291 வாய்மை · Veracity

**வாய்மை எனப்படுவது யாதெனின் யாதொன்றும்
தீமை இலாத சொலல்.**

ఇతరులకు కించిత్తయినా కీడుకలిగించని మాటలు మాట్లాడ్డమే సత్యమని చెప్పబడుతుంది.

152 பொறையுடைமை · The Possession of Patience, Forbearance

**பொறுத்தல் இறப்பினை என்றும் அதனை
மறத்தல் அதனினும் நன்று.**

చెప్పలేనంత చెరుపు చేసినప్పటికీ దానిని సహించి ఉండడం కన్న ఆ చెరుపును పూర్తిగా మరిచి పోవడమే ఉత్తమ గుణం.

211 ஒப்புரவறிதல் · Duty to Society

**கைம்மாறு வேண்டா கடப்பாடு மாரிமாட்டு
என்னாற்றுங் கொல்லோ உலகு.**

తమకు ఉపకారం చేస్తున్న వర్షానికి ప్రజలు ప్రత్యుపకారం ఏం చేస్తున్నారు? ఆ వర్షాన్ని పోలిన పెద్దలు ప్రత్యుపకారాన్ని ఆశించి సహాయం చేసేవాళ్లు కారు.

611 ஆள்வினை உடைமை · Manly Effort

**அருமை உடைத்தென்று அசாவாமை வேண்டும்
பெருமை முயற்சி தரும்.**

మన వలన ఇది చేయడానికి వీలవుతుందా అని సంశయించక వీలవుతుంది అనే నమ్మకంతో ప్రయత్నిస్తే అదే గొప్పశక్తిగా మారుతుంది.

945 மருந்து · Medicine

**மாறுபாடு இல்லாத உண்டி மறுத்துண்ணின்
ஊறுபாடு இல்லை உயிர்க்கு.**

శరీరానికి సరిపడే ఆహారమైనాసరే
అధికమైనపుడు వద్దని చెప్పి మితంగా తిన్నట్లయితే జీవించడంలో ఎలాంటి ఇబ్బందీ రాదు

423 அறிவுடைமை · The Possession of Knowledge

**எப்பொருள் யார்யார்வாய்க் கேட்பினும் அப்பொருள்
மெய்ப்பொருள் காண்ப தறிவு.**

ఏ ఒక్క విషయాన్ని గురించి ఎవరు ఏది చెప్పినప్పటికీ దానిని అలాగే గుడ్డిగా విశ్వసించక దాని నిజతత్త్వాన్ని పరిశోధించి తెలుసుకోవడమే జ్ఞానం

108 செய்ந்நன்றியறிதல் · Gratitude

**நன்றி மறப்பது நன்றன்று நன்றல்லது
அன்றே மறப்பது நன்று.**

ఒకరు తమకు చేసిన ఉపకారాన్ని మరిచిపోవడం మంచిదికాదు
వారు మనకు అపకారం చేసి ఉన్నట్లయితే దానిని ఆ క్షణమే మరిచిపోవడం మంచిది.

100 இனியவை கூறல் · The Utterance of Pleasant Words

**இனிய உளவாக இன்னாத கூறல்
கனியிருப்பக் காய்கவர்ந் தற்று.**

మధురములైన మాటలు ఎన్నో ఉన్నపుడు వాటిని వదలి కఠినంగా మాట్లాడ్డం తీయని పండును వదలి పచ్చికాయను తినడానికి సమ మవుతుంది.

991 பண்புடைமை · Courtesy

**எண்பதத்தால் எய்தல் எளிதென்ப யார்மாட்டும்
பண்புடைமை என்னும் வழக்கு.**

ఎవరైనప్పటికీ వారి దగ్గర సరళంగా మెలిగితే అదే సభ్యత అనే సౌశీల్యాన్ని పొందడానికి తేలికైన మార్గం

621 இடுக்கண் அழியாமை · Hopefulness in Trouble

**இடுக்கண் வருங்கால் நகுக அதனை
அடுத்தூர்வது அஃதொப்ப தில்.**

కష్టాలు ముంచెత్తినపుడు కలత చెందక సంతోషంతో నవ్వాలి
కష్టాలను జయించడానికి నవ్వునకు మించినది వేరేదీలేదు

972 பெருமை · Greatness

**பிறப்பொக்கும் எல்லா உயிர்க்கும் சிறப்பொவ்வா
செய்தொழில் வேற்றுமை யான்.**

పుట్టుకతో ప్రాణులన్నీ సమానమే
అయినప్పటికీ చేసేపనులనుబట్టి, తారతమ్యాలనుబట్టి కీర్త్యపకీర్తులు కలుగుతాయి

కాశీ తమిళ సంగమం 5.0 · తిరుక్కురళ్ పయిల్వోం
విద్యా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
కేంద్రీయ ప్రాచీన తమిళ సంస్థ (CICT), చెన్నై
అనువాదాలు © కేంద్రీయ ప్రాచీన తమిళ సంస్థ, చెన్నై · CC BY 4.0

kts.cict.in